



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 323 | జులై 21 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...

9490056011,9603969335


# కృష్ణవేణి కాలేజీకి మాకేం భయం...?

మాకేం భయం...?

"అధికారులకు ఆమ్యామ్యాలు ఇస్తున్నాం... మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు"

అంటూ యాజమాన్యంపై ఆరోపణలు..!



మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు"

అంటూ యాజమాన్యంపై ఆరోపణలు..!

ఫిర్యాదులు వచ్చినా చర్యలు శూన్యమా...?

అధికారుల మౌనంపై అనుమానాలు..!




'అధికారులకు ఆమ్యామ్యాలు ఇస్తున్నాం

**మన దునియా,హనుమకొండ:జూలై 20 ప్రతినిధి:**

హనుమకొండలోని కృష్ణవేణి కాలేజీ నిర్వహణపై గత కొంతకాలంగా వరుసగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాశాల అనుమతులు, గుర్తింపులు, నిర్వహణ విధానం, ఫీజుల వసూళ్ల వంటి అంశాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఇదే సమయంలో, "అధికారులకు ఆమ్యామ్యాలు ఇస్తున్నాం... మా కాలేజీని ఎవరూ ఏమీ చేయలేరు" అనే ధీమాతో యాజమాన్యం వ్యవహరిస్తోందని కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను స్వతంత్రంగా నిర్ధారించడం కాలేదు. యాజమాన్యం నుంచి కూడా దీనిపై అధికారిక వివరణ అందుబాటులో లేదు.ఈ

(మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్.. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్

నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న

(మిగతా 2వ పేజీలో..)



## విద్యార్థులపై లాఠీచార్జ్... స్పందించిన రాహుల్ గాంధీ

- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- విద్యార్థులపై దాడి అప్రజాస్వామికమని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ



(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణకు కొత్త మెట్రో ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

- తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం
- రాజ్యసభలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాతపూర్వక సమాధానం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-1కు రూ.1,204 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ఏపీలో ఎలాంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని స్పష్టీకరణ

తెలంగాణలో కొత్తగా ఎటువంటి మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

(మిగతా 2వ పేజీలో..)



## నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు!

**మన దునియా,న్యూఢిల్లీ:జూలై 20**

దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీల్లో చీలికలు ఎంపీల పిరాయింపులు మధ్య పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి,ఆగస్టు 13 వరకు సాగే ఈ ఉమ్మడి సమావేశాల్లో 5 సరికొత్త బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు...గతంలో పెండింగ్‌లో ఉన్న రెండు బిల్లుల ను ఆమోదించడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ఆదాయపు పన్ను సంస్కరణలు, సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల సంఖ్య పెంపు, ఎంఎస్ఎంఈ



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్..
# కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. “నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను” అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజైన సోమవారం, కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు ‘ఛలో పార్లమెంట్’ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో సమూల సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వారు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

# విద్యార్థులపై లాఠీచార్జ్...
# స్పందించిన రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు.ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. “ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు” అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ ‘పార్లమెంట్ ముట్టడి’కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.



# నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు!

(మొదటి పేజీ తరువాయి)

చట్టాల్లో మార్పుల వంటి కీలక ప్రతిపా దనలు ఈ బిల్లుల్లో ఉండటంతో ఈ సెషన్ దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తోంది.ఈ సమావేశాల్లో ప్రభుత్వం ముందుకు తీసుకురాబోతున్న ఐదు కొత్త బిల్లులలో దేశ ఆర్థిక, న్యాయ వ్యవస్థలపై ప్రభావం చూపే కీలక చట్టాలు ఉన్నాయి. అందులో మొదటిది దేశంలో ఐటీ రిఫార్మ్ తీసుకొ చ్చేందుకు ఉద్దేశించి న ఆదాయపు పన్ను సవరణ బిల్లు కాగా, రెండోది సుప్రీంకోర్టు లో కేసుల భారాన్ని తగ్గించేందుకు జడ్జీల సంఖ్యను పెంచేలా రూపొందించిన సుప్రీంకోర్టు సవరణ బిల్లు. ఈ రెండూ గతంలో తెచ్చిన ఆర్డినెన్స్ ల స్థానంలో రానున్నాయి. వీటితో పాటు బర్త్, డెత్ సర్టిఫికేట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు జనన, మరణాల నమోదు సవరణ బిల్లును, దేశ ప్రతిష్టను, జాతీయ చిహ్నాలను కించపరి చే వారిపై కఠిన చర్య ల కోసం జాతీయ గౌరవానికి భంగం కలిగించకుండా నిరోధించే సవరణ బిల్లును ప్రవేశపెడు తున్నారు. అలాగే దేశీయంగా చిన్న పరిశ్రమలను బలోపేతం చేసేందు కు సూక్ష్మ, చిన్న, మ ధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సవరణ బిల్లును కూడా తీసు కువస్తున్నారు. ఇవే కాకుండా గతంలో పార్లమెంట్ ముందు కు వచ్చి పెండింగ్‌లో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లుల ను కూడా ప్రభుత్వం ఈ సెషన్‌లో ఆమో దించుకోవాలని చూస్తోంది.

# కృష్ణవేణి కాలేజీకి మాకేం భయం...?

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కళాశాలపై వచ్చిన ఫిర్యాదులు సంబంధిత శాఖలకు చేరాయా? చేరితే వాటిపై విచారణ జరిగిందా? తనిఖీలు నిర్వహించారా? ఒకవేళ ఆరోపణలు నిరాధారమైతే వాటిని అధికారికంగా ఖండించారా? నిజమైతే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కావడంతో, సంబంధిత అధికారులు పారదర్శక విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. అదే సమయంలో కళాశాల యాజమాన్యం కూడా తమపై వచ్చిన ఆరోపణలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణకు కొత్త మెట్రో ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు.దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
జులై । మంగళవారం । 21 । 2026



# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించొద్దు








**సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**మన దునియా మంచిర్యాల జులై 20:**

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్బోజు రమణ, దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను పాఠశాలల నుంచి తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో కొనసాగుతున్న పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడం సరికాదన్నారు. గత ఏడాది హనుమకొండ జిల్లాలో ప్రైవేటు సంస్థల ద్వారా ఈ పథకాన్ని అమలు చేయగా, భోజనం రుచికరంగా, నాణ్యతగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిసిందన్నారు. ప్రభుత్వం ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయకుండా మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మికుల ద్వారానే కొనసాగించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాగం రాజారాం మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10,000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి. రఫియా, ఎం.డి. కరీమా మాట్లాడుతూ, 60 ఏళ్లు పైబడిన కార్మికులను అకారణంగా తొలగించడం సరికాదన్నారు. వయోపరిమితి కారణంగా తొలగించే కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ. 2 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మధ్యాహ్న భోజన పథకాన్ని యథావిధిగా కార్మికుల ద్వారానే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి దేవదాస్, అంబటి లక్ష్మణ్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం లక్ష్మి, సరిత, ఉమా, రమాదేవి, సవిత, కాంతమ్మ, సేపూరి లక్ష్మి, బుచ్చమ్మ, వరలక్ష్మి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిరసన!

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 20**


చలో పార్లమెంట్' ర్యాలీని విజయవం తం చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ పట్టుదలతో ఉంది, ఆ పార్టీకి మద్దతుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ కు భారీగా జనం తరలివచ్చారు. ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది ఆదివారం రాత్రంతా నిరసన కొనసాగించాలని సోమవారం ఉదయం పార్లమెంటు వరకు ర్యాలీ చేపట్టాలని సీజేపీ,వ్యవస్థాపకు డు అభిజిత్ దీప్కే, పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జంతర్ మంతర్‌కు చేరిన 8 వేల మంది నిరసన కారులు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశా ల తొలి రోజున ఢిల్లీ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'చలో పార్లమెంట్' పిలుపు తో కాక్రోచ్ జనతా పార్టీ సీజేపీ చేపట్టిన నిరసనకు వేలాది మంది తరలివచ్చా రు. జంతర్‌మంతర్ పరిసరాల్లో భారీగా పోలీసులు మోహరిం చారు. ర్యాలీకి అను మతి నిరాకరించిన ప్పటికీ నిరసనకారు లు ముందుకు సాగేందుకు ప్రయ త్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల అంచనా ప్రకారం జంతర్ మంతర్ వద్ద సుమా రు 8 వేల మంది నిరసనకారులు గుమిగూడారు. కీలక రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. అల్లర్ల నియంత్రణకు ప్రత్యేక వాహనాలను కూడా రంగంలోకి దించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత బీఎన్‌ఎస్‌ఎస్, సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞ లు అమల్లో ఉన్నా యని ఢిల్లీ పోలీసు లు స్పష్టం చేశారు. ర్యాలీకి ఎలాంటి అనుమతి ఇవ్వ లేదని ముందుగానే ప్రకటించారు. పార్లమెంట్ వైపు కదిలేం దుకు నిరసనకారులు ప్రయత్నించడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీలోని ఐదు మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేశారు. నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కూడా అమలు చేస్తున్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్‌తో పాటు విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ నెలకుపైగా జంతర్‌మంతర్‌లో ఆందోళన కొనసాగి స్తోంది. పార్లమెంట్ సమావేశాల ప్రారంభ రోజున చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమంతో ఈ నిరసన మరింత ఉద్ధృతమైంది.



## గన్‌తో కాల్చుకుని.. త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్య

**మన దునియా,త్రిపుర అగర్తలా: జులై 20**

రాష్ట్ర డీజీపీగా విధులు నిర్వహిస్తున్న అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయారు. అగర్తలాలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయన తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. త్రిపుర రాష్ట్రంలో సోమవారం ఉదయం ఒక షాకింగ్ ఘటన వెలుగు చూసింది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఐపీఎస్ అధికారి అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయారు. అగర్తలాలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయన తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఈ ఘాతుకానికి పాల్పడినట్టు తెలుస్తోంది. అయితే ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకొని ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అగర్తలాలోని జీబీ ఆసుపత్రికి తరలించారు. రాష్ట్ర అత్యున్నత పోలీసు అధికారి ఇలా ఆకస్మికంగా, విషాద కర రీతిలో మరణించడం త్రిపుర పరిపాలన, శాంతిభద్ర తల వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించ డంతో. ఘట నపై కేసు



నమోదు చేసుకున్న పోలీసులు.. అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్యకు గల తక్షణ కారణాలపై ఆరా తీస్తున్నారు. అలాగే సీనియర్ ఐపీఎస్ అధికారి మరణానికి దారితీసిన పరిస్థితులను నిర్ధారించడానికి ప్రభుత్వం త్వరలోనే ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా త్రిపుర కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన అనురాగ్ ధంకర్, 2025 మే నెలలో త్రిపుర డీజీపీ బాధ్యతలు స్వీకరించారు.

## అక్రమంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం

**ఇందన్‌పల్లి రేంజ్‌లో అటవీ అధికారుల తనిఖీలు**




**ఖానాపూర్ ఆర్సి మన దునియా ;జన్నారం,జూలై 20:**




అక్రమంగా తరలిస్తున్న టేకు అటవీ ఉత్పత్తులను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఇందన్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలోని కలమడుగు చెక్‌పోస్ట్ వద్ద సోమవారం నిర్వహించిన తనిఖీల్లో ఋా 19 ు 3770 నంబర్ గల అశోక్ లేలాండ్ మినీ వ్యాన్‌లో ఎలాంటి చెల్లుబాటు అయ్యే అటవీ రవాణా అనుమతి లేకుండా తరలిస్తున్న టేకు దూలాలు, టేకు ఫర్నిచర్, టేకు దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని, అందులోని అటవీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని సంబంధిత అటవీ చట్టాల ప్రకారం అటవీ నేర కేసు నమోదు చేశారు. అక్రమ రవాణాకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ తనిఖీల్లో ఎఫ్ఎస్ఓ మధుకర్, ఎఫ్‌బీఓలు పోచయ్య, తన్వీర్, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు. అటవీ సంపదను అక్రమంగా నరికివేయడం, రవాణా చేయడంపై నిరంతరం నిఘా ఉంచామని ఇందన్‌పల్లి అటవీ రేంజ్ అధికారి జి. లక్ష్మీనారాయణ తెలిపారు. అటవీ నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కలప రవాణాపై సమాచారం ఉంటే అటవీ శాఖకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## నామమాత్ర మెడికల్ బోర్డును వ్యతిరేకిస్తాం.

**కార్మికులను ఆందోళనలకు గురి చేయవద్దు**

**మన దునియా, జులై 20,మంచిర్యాల జిల్లా**




గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు పెట్టకుండా కాలయా పన చేసి. గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి సింగరేణిలో పెండింగ్ సమస్యలపై మెడికల్ బోర్డుపై సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినదనీ అదేవిధంగా అన్ని సంఘాలు దీనిపై ఉద్యమాలు చేయడం వల్ల సమ్మె నోటీస్ పై స్పందించి తీరా ఈనెల 17,18, తేదీలలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి నామమాత్రంగా తూతూ మంత్రం గా మెడికల్ బోర్డు పెట్టి 20 శాతం అన్ఫిట్ (ఇన్వాల్యుయేషన్) చేయడాన్ని ఏఐటియూసి (ఏఐటీయూసీ) యూనియన్ గా వ్యతిరేకిస్తున్నామని గతంలో నూటికి 40 శాతం , 50 శాతం అన్ఫిట్ చేసేవారు. కానీ సింగరేణిలో రాజకీయ జోక్యంతో యాజమాన్యం మెప్పుల కోసం కార్మికులను ఆందోళనకు గురి చేస్తున్నారు పాత పద్ధతిలో మెడికల్ బోర్డు ను అమలు చేయాలని లేనియెడల గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఆందోళనలు చేయక తప్పదని బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్ లు అన్నారు ఈ సమావేశంలో జీఎం ఆఫీస్ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి వి రమణ, గోపతి సత్యనారాయణ. నాగేశ్వరరావు. ఫిట్ కార్యదర్శిలు గాండ్ల సంపత్. మద్రి కుమారస్వామి. కల్వల శ్రీనివాస్. నాగరాజు. తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఏ లతో టీపీసీసీ నేతల సమావేశం

**మన దునియా,జులై 20,,మంచిర్యాల జిల్లా**

జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని టీపీసీసీ జిల్లా ఇన్‌చార్జి కొట్యా నాయక్, టీపీసీసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి బీఎల్ఓలకు సూచించారు. సోమవారం మందమర్రి మూడవ జోన్ రామాలయంలో 10 బూత్‌లకు సంబంధించిన బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి అర్హుడి వివరాలను సక్రమంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమలరెడ్డి, వనం నరసయ్య, రాచర్ల గణేష్, ఎండీ ఇసాక్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ట్రైనీ ఐపీఎస్ అధికారి ఆత్మహత్యాయత్నం!

**మన దునియా,హైదరాబాద్:జులై 20**



జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కేసులో ఒక ట్రైనీ ఐపీఎస్ అధికారి ఆత్మహత్య కు యత్నించడం పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. తోటి మహిళా అధికారి ఇచ్చిన లైంగిక వేధింపుల ఫిర్యాదుతో కేసు నమోదు కావడం, ఆపై తీవ్ర డిప్రెషన్‌కు లోనవడమే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి, ఎర్రగడ్డ మోతీనగర్‌లోని తన సోదరుడి నివాసంలో ఈరోజు ఉదయం శానిటైజర్ తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు దీనిని గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే స్పందించి, ఆయనను చికిత్స నిమిత్తం ఎస్సార్ నగర్ పరిధిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణ నిర్ణయా నికి వెనుక ఉన్న కారణాలను పరిశీలి స్తే.. నిన్ననే ఉదయ్ కృష్ణారెడ్డిపై ఒక సహచర మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి లైంగిక వేధిం పుల ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసు లు కృష్ణారెడ్డిపై అధికారికంగా కేసు నమోదు చేశారు. ఉన్నతమైన పోలీస్ ఉద్యోగంలో ఉంటూ ఇలాంటి తీవ్రమైన కేసు నమోదు కావడంతో ఉదయ్ కృష్ణారెడ్డి తీవ్ర మన స్తాపానికి, డిప్రెషన్‌కు గురయ్యారు. అదే మానసిక ఆందోళన లో సోదరుడి ఇంటికి వెళ్లిన ఆయన ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు ప్రాథ మిక సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యార్థులకు ఏక రీతి హెయిర్ కట్!

**మన దునియా,అమరావతి:జులై 20**



సినిమాలు క్రీడాకారుల ప్రభావం తో విభిన్న హెయిర్ స్టైల్స్‌ను అనుసరించే విద్యార్థులకు ఇకపై బ్రేక్ పడనుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే బాలురందరూ ఒకే తరహా హెయిర్ కట్‌తో పాఠశాలకు రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ విద్యా సంవత్స రం నుంచే ఈ నిబం ధనలు అమల్లోకి రానున్నాయి.చదువుపై దృష్టి.. క్రమశిక్షణే లక్ష్యం పాఠశాలల్లో కొందరు విద్యార్థులు సినీ హీరోలు, క్రికెటర్ల ను అనుకరిస్తూ విభి న్న హెయిర్ స్టైల్స్‌తో వస్తుండటంతో చదువుకంటే రూపు రేఖలపై ఎక్కువ దృష్టి పెడుతున్నట్లు విద్యాశాఖ గుర్తించింది. విద్యార్థుల్లో క్రమ శిక్షణ, సమానత్వ భావన పెంపొందిం చడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు అధికారులు తెలిపారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్లో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

జూలై 20, బాన్సువాడ.న్సువాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ సోమవారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో తిరిగి చేరారు. కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.మోరిల్ శ్రీనివాస్ గతంలో బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేశారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గంలో కీలకంగా వ్యవహరించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకులు, కార్యకర్తల సమన్వయంలో చురుకైన పాత్ర పోషించారు. అయితే ఇటీవల రాష్ట్ర రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన శ్రీనివాస్ తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ లో స్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పార్టీ లక్ష్యమని, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హనుమంత్ షిండే, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఆడిషనల్ ఎస్పీ.

**మన దునియా,రేగొండ:జూలై 20**




జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, సోమవారం రేగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు.

# హైదరాబాద్ లో ముగ్గురు బాలికల అదృశ్యం?

**మన దునియా,హైదరాబాద్:జులై 20**




హైదరాబాద్‌లో ముగ్గురు మైనర్ బాలికలు ఒకేసారి అదృశ్యం కావడం నగరంలో కలకలం రేపుతోంది. దోమల గూడ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోవడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తు న్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వలస కార్మిక కుటుం బాలు దోమలగూడ లోని ఫరీద్ బస్తీలో నివాసం ఉంటున్నాయి. అదే ప్రాంతానికి చెందిన సహిత కుమారి, స్నేహ కుమారి, లత అనే ముగ్గురు మైనర్ బాలికలు ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపో వడంతో వారి తల్లి దండ్రులు దోమల గూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి బాలికలు వెళ్లిన మార్గాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీ లించారు. విచారణ లో బాలికలు మొదట హిమాయత్ నగర్‌లో ఓ ఆటో ఎక్కిట్లు గుర్తించారు. ఆ తర్వాత వారు కాచిగూడ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ట్లు సీసీటీవీ ఫుటేజీ లో నమోదైంది. దర్యాప్తులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చిం ది. కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి బాలిక లు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం రెండు రైల్వే స్టేషన్ల లోని సీసీటీవీ ఫుటేజీ లను క్షుణ్ణంగా పరిశీ లిస్తూ వారి కదలికల ను ట్రాక్ చేస్తున్నారు.బాలికలు తమ స్వగ్రామమైన ఛత్తీస్ గఢ్‌కు వెళ్లి ఉండొచ్చ నే అనుమానంతో పోలీసులు ఆ దిశగా కూడా విచారణ చేపట్టారు. రైల్వే అధికారులు, ఇతర జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. మరోవైపు ముగ్గురు బాలికల ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. బాలికలను వీలైనంత త్వరగా గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఎక్సరే యంత్రం మూలన... టెక్నీషియన్‌కు జీతం!





వినతి పత్రం

తేదీ:-20-07-2026

గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి నమస్కరించి వ్రాయునది

విషయం:- కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ 30 పడకల హాస్పిటల్,రేడియోగ్రఫర్ డిప్యూటెషన్ రద్దు చేసి డార్క్ రూమ్ అసిస్టెంట్ ను తొలగించాలి.

కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న రేడియోగ్రఫర్ డిప్యూటెషన్ రద్దు చేసి,డార్క్ రూమ్ అసిస్టెంట్ ను తొలగించాలి విజ్ఞప్తి చేస్తున్నాము. గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి పని లేకుండా 10 గంటలకు వచ్చామా 12 గంటలకు వెళ్ళిపోయామా నెల నెల జీతం పడిందా అన్నట్లుగా ఉంది. ఆసుపత్రికి సెక్యూరిటీ లేక డాక్టర్లు,స్టాఫ్ నర్సులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైన చోట పోస్ట్ లను భర్తీ చేయక, ఎక్సరే లేకున్నా రేడియో గ్రాఫర్ ను డిప్యుటేషన్ మీద కమలాపూర్ కి పంపి దానికి ఒక డార్క్ రూమ్ అసిస్టెంట్ ను నియమించారు. ప్రస్తుతానికి పైన పేర్కొన్న ఇద్దరితో కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పెద్దగా ఉపయోగం లేదు. అవసరం ఉన్న చోట వారిని వాడుకుని ఆసుపత్రికి అవసరమైన ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది ని నియమించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు

ఉప్పుల శివ
డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్
జిల్లా కన్వీనర్ హన్మకొండ.
9390362270

**పని లేని పోస్టులకు ప్రజాధనం ఎందుకు వృథా?**

**పరకాల ఆసుపత్రిలోనే లేని డార్క్‌రూమ్ అసిస్టెంట్ కమలాపూర్‌లో ఎందుకు?**

**అవసరం లేని పోస్టులు రద్దు చేసి... ఆసుపత్రికి ముగ్గురు సెక్యూరిటీ గార్డులను నియమించాలి**

**ప్రజావాణిలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ,కి, ఉప్పుల శివ ఫిర్యాదు**

**మన దునియా కమలాపూర్**

హన్మకొండ జిల్లా,కమలాపూర్ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు మూడేళ్లుగా ఎక్సరే యంత్రం పనిచేయకపోయినా, రేడియోగ్రాఫర్‌ను డిప్యూటేషన్‌పై కొనసాగిస్తూ, కొత్తగా డార్క్‌రూమ్ అసిస్టెంట్ పోస్టును ఏర్పాటు చేయడంపై డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అవసరం లేని పోస్టుల పేరుతో ప్రజాధనం వృథా చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌కు వినతిపత్రం అందజేశారు."ఎక్సరే లేని చోట టెక్నీషియన్ ఎందుకు? పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలోనే లేని డార్క్‌రూమ్ అసిస్టెంట్ కమలాపూర్‌లో ఎందుకు?" అని ప్రశ్నించారు. రెండేళ్లలో డార్క్‌రూమ్ అసిస్టెంట్ పోస్టు ద్వారా రూ.3 లక్షలకు పైగా ప్రజాధనం వృథా అయిందని ఆరోపించారు. వైద్యులు, సిబ్బంది రక్షణకు సెక్యూరిటీ గార్డులు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా, అవసరం లేని పోస్టులకు నియామకాలు చేపట్టడం సరికాదన్నారు. రేడియోగ్రాఫర్‌ను ఎక్సరే సేవలు అవసరమైన ఆసుపత్రికి పంపించి, డార్క్‌రూమ్ అసిస్టెంట్ పోస్టును రద్దు చేసి కమలాపూర్ ఆసుపత్రికి ముగ్గురు సెక్యూరిటీ గార్డులను నియమించాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించినట్లు ఉప్పుల శివ తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి





**వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

**ప్రత్యేక వైద్య శిబిరాలతో ప్రజలకు అవగాహన కల్పించాలి**

**కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్ పబ్బు సతీష్**

**మన దునియా కమలాపూర్**

కమలాపూర్,ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ సూచించారు. సోమవారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ చందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,వైద్యాధికారి నాగరాజుతో మాట్లాడి ఆసుపత్రిలోని పరిస్థితులు, వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కనుకుంట్ల అరవింద్, పచ్చిమట్ల కుమారస్వామి, బైరీ రాజేష్ పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

**డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం**
**దీపం-2.0 లబ్ధిదారులకు నిర్ధారిత తేదీల్లో నగదు జమ**
**ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**

**మన దునియా,అమరావతి:జులై 20**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని... దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. సేవల సులభతరానికే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారనే అంశం సమీక్షలో ప్రస్తావ-నకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రం- ఆర్ఎస్కె లను ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రైవేటీకరణ ఎంత మాత్రమూ కాదు. పాస్ పోర్టు సేవా కేంద్రాల తరహాలోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు పని చేస్తాయి. పాస్ పోర్టు సేవా కేంద్రాల పనితీరు ఏ విధంగా జరుగుతుందో... ఆ తర్వాత ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో వివరించండి. పాస్ పోర్టు సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక పాస్ పోర్టు ప్రాసెసింగ్ అనేది చాలా సులువైంది. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పనితీరు ఉంటుంది. అయితే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే లాభాలను వివరించాలి. అలాగే డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతాం. దీపం-2.0 పథక లబ్దిదారులకు ఇచ్చే సబ్సిడీని క్రమపద్ధతిలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్సిడీని నిర్ధారిత తేదీల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ-ఆర్థిక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి అమలు చేయాలి"అని సీఎం చంద్రబాబు




ఆదేశించారు.

**లిటిగెంట్ పిటిషనర్లకు కౌన్సెలింగ్**

"లిటిగెంట్ పిటిషనర్లను ఏ విధంగా కట్టడి చేయాలి. ఎలాంటి ప్రజా ప్రయోజనం లేకుండా చేసే ఫిర్యాదు దారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా 81 మంది లిటిగెంట్ పిటిషనర్లు ఉన్నట్టు గుర్తించాం. వీరు సరాసరి ఒక్కొక్కరు 246 పిటిషన్లు పెడుతున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపించాలి. వారు పెట్టే అర్జీల్లో ప్రజా ప్రయోజనాలు ఉంటే వాటిని పరిశీలించాలి. ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేసే ఉద్దేశంతో పిటిషన్లు పెట్టే వారిని గుర్తించాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రాధాన్యతల వారీగా ఆర్థిక సమస్యలను పరిష్కరిద్దాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా ప్రస్తుతం 49 శాతం లోటు వర్షపాతం ఉంది. ఈ ప్రభావం నుంచి బయటపడేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. ఈ మేరకు రైతుల్లో అవగాహన కల్పించాలి. డ్రై క్రాప్స్ వేసేలా రైతులను ప్రోత్సహించండి. ఇదే సమయంలో వీబీ జీ రామ్ జీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి. జలధార పనులకు వీబీ జీ రామ్ జీ పనుల్ని అనుసంధానం చేయాలి. ప్రజాభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పని విధానం మార్చుకోవాలి. పరిపాలనా విధానాలను మెరుగుపరుచుకోవాలి. సమస్యలు ఉత్పన్నమయ్యాక చర్యలు తీసుకోవడంతోపాటు... ముందుగానే ఏయే సమస్యలు వస్తాయనే విషయాన్ని అంచనా వేసి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను భరించలేని విధంగా వేధించడం వలన కన్న తండ్రి ఇద్దరు అక్కలే హంతకులుగా మారారు

- **మృతి చెందిన వ్యక్తి రోజు మద్యం తాగీ వచ్చి సాయంత్రం వేళలో కుటుంబ సభ్యులను వేధించడం వల్లనే హత్య చేశామన్న తండ్రి ఇద్దరు అక్కలు**

**మన దునియా, వాజేడు ,జులై 20**




ములుగు జిల్లా వాజేడు మండలం కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగూడెం గ్రామంలో యువకుడి హత్య ను సేదించిన పోలీసులు కన్న తండ్రి ఇద్దరు అక్కలే హత్య చేసినట్టు దర్యాప్తులో అంగీకరించారు మృతుడు చలపతి ( 30)సం హత్యకు కారణమైన తండ్రి మడే మదనయ్య తో పాటు ఇద్దరు అక్కలు హత్య చేసినట్టు దర్యాప్తులో తేలింది ఈ మేరకు వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ పేరు ఎస్సై కృష్ణ ప్రసాద్ సోమవారం వివరాలు వెల్లడించారు పోలీసుల కథనం ప్రకారం జులై 17 అర్ధరాత్రి ఇంటి లోపల అతను పడుకునే గదిలో నిద్రిస్తుండగా చలపతిని గొడ్డలితో దారుణంగా హత్య చేశారు దర్యాప్తు సేపట్టిన పోలీసులు కేసు నమోదు చేసి సాంకేతిక ఆధారాలు విచారణలో నేరాన్ని అంగీకరించారు మృతుడు మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలు మరిసి తరచూ తల్లిదండ్రులతో అక్కలను వేధించడం తో దాడులకు పాల్పడేవాడు తీవ్ర భయభ్రాంతులకు గురైన వారు అతని హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసుల విచారణలో తెలిపారు జులై 17న అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న గొడ్డలితో ,తల ,మెడ గొంతు,పై విచక్షణ రహితంగా దాడి చేసినట్లు పోలీసుల విచారణలో తెలిపారు హత్య చేయటానికి ఉపయోగించిన గొడ్డలిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ముగ్గురు నిందితులను సోమవారం అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు కేసు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు

## ఇనాయత్ నగర్ గ్రామంలో 14 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన

**కమ్మర్‌పల్లి ఎస్ఐ సిహెచ్. సతీష్**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి మండలం హిమాయత్ నగర్, గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించారు. ?గ్రామస్తులకు 20 హెల్మెట్లను పంపిణీ చేసిన సర్పంచ్ లలితా రాములు నాయక్. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు, కమ్మర్‌పల్లి పోలీసుల సూచనలతో ఇనాయత్ నగర్ గ్రామం మరియు గ్రామ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 14 సీసీటీవీ కెమెరాలను కమ్మర్‌పల్లి ఎస్ఐ సిహెచ్. సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ?పోలీస్ శాఖ పిలుపునకు స్పందించి, గ్రామంలో భద్రతను పెంపొందించేందుకు ఇనాయత్ నగర్ గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిధులు సమకూర్చుకుని ఈ 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎస్ఐ సతీష్ గ్రామస్తులను అభినందించారు.రోడ్డు భద్రతపై అవగాహన - హెల్మెట్ల పంపిణీ:ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఇనాయత్ నగర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి లలితా రాములు నాయక్ గారు తమ సామాజిక బాధ్యతగా గ్రామానికి చెందిన 20 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ సిహెచ్. సతీష్ మాట్లాడుతూ:"గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు తగ్గుముఖం పడతాయి. మూడో కన్నుగా పిలవబడే సీసీ కెమెరాలు నిరంతరం నిఘా ఉంచడం ద్వారా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చు. అలాగే శాంతిభద్రతలతో పాటు రోడ్డు భద్రత కూడా అంతే ముఖ్యమని, సర్పంచ్ గ్రామస్తుల రక్షణ కోసం హెల్మెట్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని" కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మకిలి అనిల్ గ్రామ సెక్రెటరీ అజయ్ , గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం





- **ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు**

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:జులై 20**

భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా షీ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, మహిళలపై వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, వ్యక్తిగత భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తమ పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఎవరైనా మహిళలు లేదా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని కోరారు. షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవలను వినియోగించాలని, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు.

## అంకాపూర్ లో హైటెన్షన్..!

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:అంకాపూర్ జూలై 20**

అంకాపూర్ లో టెన్షన్ హైటేషన్ బిజెపి కాంగ్రెస్ నేతల గృహ నిర్బంధం నిజామాబాద్ జిల్లా ఆర్మూరు లో టెన్షన్ వాతావరణం నెలకొంది బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఛలో అంకాపూర్ పైడి రాకేష్ రెడ్డి ఇల్లుముట్టడికి కాంగ్రెస్ నేత వినయ్ రెడ్డి పిలుపు నిచ్చారు. దీంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎన్నికల సమయంలో ఒక్క రూపాయికివైద్యం, ఒక్కొక్క గ్రామానికి స్వచ్ఛందంగా పేదలకు పది ఇండ్లు నిర్మిస్తానని, ఒక సమత్సరంలో ఆర్మూరు కు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి మర్చారని దీంతో ఎమ్మెల్యేకు గుర్తుచేయడశీ కోసం అంకాపూర్లోని ఆయన ఇంటిని ముట్టడిస్తామని తెలపడంతో దానికి కౌంటర్ గా రాకేష్ రెడ్డి వీడియో రిలీజ్ చేశారు. నా ఇల్లు ముట్టడించే స్థాయి మిది కాదని ఆయన మీడియాతో అన్నారు. నా ఇల్లు ముట్టడించాలంటే ముఖ్యమంత్రి, మంత్రులు ముట్టడించాలని అన్నారు. దీంతో పోలీస్ కమిషనర్ రెండు రోజులపాటు 144 సెక్షన్ విధించారు. దీంతో ఆర్మూరు లో ఉద్రిక్తవతవరణం నెలకొంది ముందస్తుగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉదయం నుండే రాకేష్ రెడ్డి ని గృహ నిర్బంధం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినయ్ కుమార్ రెడ్డి ఇంటి వద్ద కూడా పోలీస్ బలగాల తో బందోబస్తు ఏర్పాటుచేశారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీల నేతలు సోమవారం పోటాపోటీ కార్యక్రమాలతో అంకాపూర్ గ్రామం హైటెన్షన్ వాతావరణం నెలకొంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఆర్మూర్‌లో హైటెన్షన్.. సవాళ్లు..

## ప్రతిసవాళ్లతో ఉద్రిక్తత

- ఆర్మూర్‌లో సోమవారం హై టెన్షన్ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ బీజేపీ నేతల పోటాపోటీ సవాళ్లు.. ప్రతి సవాళ్లతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



ఆర్మూర్ లోసోమవారం హై టెన్షన్ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ బీజేపీ నేతల పోటాపోటీ సవాళ్లు.. ప్రతి సవాళ్లతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పోలీసుశాఖ అప్రమత్తమైంది. బీఎన్?ఎస్? 163ని ప్రయోగించింది. ఎమ్మెల్యే రాకేష్? రెడ్డి, పొద్దుటూరి వినయ్?కుమార్?లను ముందస్తుగా హౌస్? అరెస్ట్? చేశారు. అయితే అంకాపూర్?లో ఎమ్మెల్యే రాకేష్? రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పలువురు కాంగ్రెస్? నాయకులు యత్నించగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'చలో అంకాపూర్'?కు పిలుపునివ్వడం.. తాము సైతం బలం ప్రదర్శిస్తామని బీజేపీ నాయకులు పేర్కొనడంతో రెండురోజులుగా ఆర్మూర్? పట్టణంలో పరిస్థితి హాట్?హాట్?గా మారింది. దీంతో పోలీసులు సైతం అప్రమత్తమయ్యారు. సోమవారం కాంగ్రెస్? ఆర్మూర్ నియోజక వర్గం వినయ్ కుమార్ రెడ్డిని పీవీఆర్? భవన్?లో పోలీసులు ఉదయాన్నే హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్?లోని తన నివాసంలో బీజేపీ నాయకులతో ఉదయాన్నే సమావేశం కాగా పోలీసులు ఆయనను సైతం హౌస్ అరెస్ట్ చేశారు.

ఆర్మూర్ ,బీజేపీ, కాంగ్రెస్ నేతల అరెస్ట్..

అంకాపూర్?లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మద్దతుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణ ఆర్మూర్?కు బయలుదేరగా ఆయనను సైతం పోలీసులు హౌస్? అరెస్ట్? చేశారు. మరోవైపు ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్, ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి ఆయా మండలాల పోలీస్?స్టేషన్లకు తరలించారు. మరోవైపు రాకేష్ రెడ్డి ఇంటి ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్?కు తరలించారు. దీంతో అంకాపూర్?లో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.

ఆర్మూర్ టౌన్ కాంగ్రెస్ నాయకుల మెడలోని బంగారు గొలుసులు లాక్కోండి..

కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఆ పార్టీ నేతల మెడలలోని బంగారు గొలుసులు లాక్కోవాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఈ విషయంలో మహిళలకు తాను అండగా ఉంటానన్నారు. మహిళలు ధైర్యంగా ఆ బంగారు గొలుసులు అమ్మేసి తనకు రిసిప్ట్ పెట్టాలని సూచించారు. స్కూటీలు ఇస్తామని సైతం హామీ ఇచ్చి కాంగ్రెస్? పార్టీ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకుల షోరూంలో నుంచి స్కూటీలు సైతం ఎత్తుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దె దింపుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులాచారి రాకేష్ రెడ్డి మద్దతుగా అంకాపూర్?కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో చర్చకు రాకేష్?రెడ్డి సిద్ధంగా ఉన్నారని పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్? చేయడం తగదన్నారు. ఆర్మూర్, ఇందూర్ అభివృద్ధి ఎవరు అడ్డుకుంటున్నారో అందరికీ తెలుసన్నారు.

ఆర్మూర్ సొంత ఊరులోనే సర్పంచ్?ను గెలిపించుకోలేకపోయాడు..

అంకాపూర్ గ్రామంలోనే సర్పంచ్ గెలిపించుకోలేని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తరచూ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్?లకు తరచూ సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్?ఛార్జి వినయ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. పోలీసులు హౌస్ అరెస్ట్ చేయగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15న నిజామాబాద్?లో బీజేపీ రణభేరిలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలే 'చలో అంకాపూర్' పిలుపునకు దారితీసిందన్నారు. పీసీసీ చీఫ్?ను రాజీనామా చేసి పోటీ చేయాలని పిలిచే అవసరం లేదని.. ఇక్కడ పోటీకి తాను సిద్ధంగా ఉన్నానని వినయ్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో 86 గ్రామ పంచాయతీలకు బీజేపీ 11 సర్పంచ్? స్థానాలు గెలిస్తే 66 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని ఆయన గుర్తు చేశారు.

ఆర్మూర్. పోలీసుల ఆధీనంలో అంకాపూర్?..

ఆర్మూర్? ఎమ్మెల్యే రాకేష్? రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని కాంగ్రెస్? నిర్ణయించడంతో పోలీసులు అంకాపూర్?ను చుట్టుముట్టారు. అన్ని దారులను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అంకాపూర్?లోకి వచ్చీవెళ్లే ప్రతిఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు బీఎన్?ఎస్? 163 అమల్లో ఉన్నందున పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్? కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్?స్టేషన్?కు తరలించారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం -- ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.





**మన దునియా,భూపాలపల్లి జిల్లా:జూలై 20**

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 13 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల



సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి







- సి సి కెమెరా 100 మంది పోలీసులతో సమానం అవుతుంది.
- 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.
- 'నేను సైతం' కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పోలీసుల పిలుపు

**మన దునియా,ఏటూరునాగారం, జూలై 20**

డిజిపి ఉత్తర్వుల మేరకు ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ సూచనలతో, ములుగు డీఎస్పీ రవీందర్ పర్యవేక్షణలో, పస్రా సీఐ దయాకర్ ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నేను సైతం" కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా దంపెల్లిగూడెం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సీతారాం, వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో 9 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే పస్రాకు చెందిన సంపత్ రెడ్డి తన నివాసంలో 3 సీసీ కెమెరాలు, చల్వాయి గ్రామానికి చెందిన దుకాణదారుడు నర్సయ్య తన షాపు వద్ద 3 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో సీసీ కెమెరాలు అత్యంత కీలకమని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అవుతుంది అన్నారు ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో, ప్రతి ఇంటికి, ప్రతి వ్యాపార సంస్థకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు, సంఘటనలపై వేగంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పోలీసులు పేర్కొన్నారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్స్ కు మూడు రోజుల ఇంటిగ్రేట్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు







ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా సెకండరీ గ్రేడ్ టీచర్స్కు మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమమును ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి తేజవతి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గణితం మరియు భాషా సామర్థ్యాలయందు ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులు వెనుకబడి ఉన్నారని దానిని అధిగమించడానికి ఈ సంవత్సరం కొత్తగా రెమిడేషన్ క్లాసెస్ ప్రతిరోజు మూడు నుంచి నాలుగు గంటల వరకు 60 నిమిషాలు బోధించాలని వారంలో రెండు రోజులు తెలుగు రెండు రోజులు ఇంగ్లీషు రెండు రోజులు గణితం బోధించాలి ప్రతిరోజు 30 నిమిషాలు లైబ్రరీ బుక్స్ చదివించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఎంఈఓ తేజ వెంకటేశ్వర్లు కాంప్లెక్స్ హెచ్ఎం సోయం ఆనందరావు ప్యానల్ టీం మెంబెర్స్ బి జయేందర్ రావు మండల రిసోర్స్ పర్సన్స్ లు పి జానక రావు పూనెం రమేష్ కరుటూరి సతీష్ కుమార్ దాసుల నాగార్జున పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం





**ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు**


**ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష**

**పాల్గొన్న ఎమ్మెల్యే డా .ఆర్.భూపతి రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ తో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి,నగర మేయర్ ఉమారాణి , ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ - సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటల రక్షణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు జాగ్రత్తలు పాటించాలని.. ప్రత్యామ్నాయం పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, వెక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధర్మవరం టు చెరుకూరు డబల్ రోడ్డు పనులు 20 నుండి 30 రోజుల మధ్యలో ప్రారంభించాలని ప్రజా పోరాటాల అధ్యక్షులు ముత్యబోయిన మహేందర్ డిమైండ్






**మన దునియా, వాజేడు, జులై 20**

ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం నుండి చెరుకూరు వరకు అత్యంత అద్వానంగా మారిన రహదారిని వెంటనే పునర్ నిర్మించాలని నిత్యం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఇసుక లారీల రాకపోకలను అడ్డుకోవాలని కోరుతూ తూ ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో 100 పేజీల వినతి పత్రం సమర్పించారు ప్రజా పోరాటాల సమితి అధ్యక్షుడు ముత్యబోయిన మహేందర్ నేతృత్వంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రజావాణి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అధికారులను కలిసి తమ నిరసనను ఆవేదనను తెలుపుతారని ఈ సందర్భంగా ప్రజా పోరాటాల సమితి అధ్యక్షుడు ముత్యబోయిన మహేందర్ మాట్లాడుతూ ధర్మవరం నుండి చెరుక రీరు వెళ్లే రోడ్డు విచ్చలవిడిగా తిరుగుతున్న భారీ ఇసుక లారీల మితిమీరిన వేగం అమితమైన బరువు కారణంగా పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రహదారి పొడవున ఏర్పడిన భారీ గుంతలు కాస్త బురద గుంటలుగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు కనీసం నడవడానికి కూడా ఊర్లోను ఈ భావనమైన పరిస్థితి వల్ల శుక్రవారం ఉన్న ఆందోళన వ్యక్తం చేశారు మరి ముఖ్యంగా రాత్రివేళలో లైట్లు మరియు సరైన సిగ్నల్స్ లేకుండా అతివేగం గా తీసుకోవచ్చు ఇసుక లారీల వల్ల గ్రామ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడింది రోడ్డు అద్వానంగా మారడం వల్ల అత్యవసర సమయాల్లో గ్రామాల్లోకి కనీసం 108 గాని ఇతర వైద్య వాహనాలు గాని రాలేకపోతున్నాయని దీనివల్ల సకాలంలో వైద్యం అందక గర్భిణీ లు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు గ్రామ ప్రజలు మరియు ప్రజా పోరాటాల సమితి వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారులు రాబోయే 2 0నుండి 30 రోజుల్లో గా ధర్మవరం టు చెరుకూరు డబల్ రోడ్డు పనులు నిర్మాణం చేయాలని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు అధికారుల నిర్ణయం పై స్పందిస్తూ మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నందుకు అధికారులకు ప్రజా పోరాటాల సమితి మరియు గ్రామస్తులు తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ముత్యబోయిన మహేందర్ అధికారులకు మరియు ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు అధికారులు ఇచ్చిన 30 రోజుల గడువును మేము గౌరవిస్తున్నాము స్వాగతిస్తున్నాము ఒకవేళ అధికారులు ఇచ్చిన మాట సమయంలోగా డబల్ రోడ్డు పనులు ప్రారంభించక పోతే మాత్రం తదుపరి గ్రీవెన్స్ డే ప్రజావాణి నాటికి వందల మంది గ్రామస్తులు కలిసి అందరి చేతిలో మొబైల్ వీడియో రికార్డింగ్లతో గ్రీవెన్స్ గర్జన పేరుతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం అధికారుల వైఫల్యాలను డిజిటల్ సాక్షిగా నిలదీస్తా అప్పటివరకు ప్రజల భద్రత దీక్ష ఈ మార్గంలో ఇసుక లారీలు రాకపోకలపై కఠిన నియంత్రణ విధించాలని లేదా ప్రత్యన్యాయం మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రకారం సకాలంలో నాణ్యమైన డబల్ రోడ్డు పనులు ప్రారంభించి గ్రామస్తుల ప్రాణాలను రవాణా ఇబ్బందులను శ్వాస తంగ తొలగించాల కోరారు

## న్నిస్ రంగంలో సంచలన నిర్ణయం... ఇకపై క్రీడాకారిణులకు లింగ నిర్ధారణ పరీక్షలు



మహిళా టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) సంచలన నిర్ణయం తీసుకుంది. డబ్ల్యూటీఏ టూర్‌లో పాల్గొనాలనుకునే క్రీడాకారిణులందరికీ తప్పనిసరిగా జన్యుపరమైన లింగ నిర్ధారణ పరీక్షలు (జెనెటిక్ సెక్స్ టెస్టింగ్) ప్రవేశపెట్టింది. ఈ కొత్త నిబంధన మంగళవారం నుంచే అమల్లోకి వస్తుందని సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.కొత్త నిబంధనల ప్రకారం, ప్లేయర్లు తమ బుగ్గ, రక్తం, లేదా లాలాజల నమూనాలను పరీక్ష కోసం ఇవ్వాలి. పురుష లక్షణాల అభివృద్ధికి కారణమయ్యే క్రోమోజోమ్‌లోని ఎస్ఆర్‌వై జన్యువు ఉనికిని గుర్తించడానికి ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షలో నెగెటివ్ (జన్యువు లేదని) వచ్చిన వారే టోర్నమెంట్‌లలో ఆడేందుకు అర్హులు. పాజిటివ్ వచ్చిన వారికి తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ టెస్టును క్రీడాకారిణి జీవితంలో ఒక్కసారి మాత్రమే చేయనున్నారు. పరీక్షను నిరాకరించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కూడా డబ్ల్యూటీఏ హెచ్చరించింది.ట్రాన్స్‌జెండర్ మహిళలు గత రెండేళ్లుగా తమ టెస్టోస్టెరాన్ స్థాయిలను నిర్దిష్ట పరిమితిలోపు కొనసాగించినట్లయితే పోటీ పడటానికి అనుమతించే పాత విధానం స్థానంలో ఈ కొత్త రూల్ వచ్చింది. మహిళల టెన్నిస్‌లో సమాన అవకాశాలు, న్యాయమైన పోటీని నిర్ధారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు డబ్ల్యూటీఏ తెలిపింది. ఇది సున్నితమైన విషయమని, ఈ విధానాన్ని అమలు చేసేటప్పుడు క్రీడాకారులందరినీ గౌరవంగా చూసుకుంటామని పేర్కొంది. ఇప్పటికే వరల్డ్ అథ్లెటిక్స్ (2025 సెప్టెంబర్), వరల్డ్ బాక్సింగ్ (2025 మే) వంటి సంస్థలు కూడా మహిళా విభాగాల్లో పోటీపడే అథ్లెట్లకు ఇలాంటి జన్యు పరీక్షలను తప్పనిసరి చేశాయి.

## అన్ని విమర్శలకు రోహిత్ శర్మ సమాధానం ఇదే... పాక్ మాజీ క్రికెటర్ ప్రశంసలు

**ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ అద్భుతమని కమ్రాన్ అక్మల్ ప్రశంస**

**తన భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు రోహిత్ బ్యాట్‌తోనే జవాబిచ్చాడని వ్యాఖ్య**

**రోహిత్, కోహ్లీ ఎప్పుడు రిటైర్ అవ్వాలో వారే నిర్ణయించుకుంటారని పేర్కొన్న అక్మల్**

**భారత ఓటమికి పేలవమైన బౌలింగే కారణమని విశ్లేషణ**

**కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించకపోవడం జట్టుకు నష్టం చేసిందని అభిప్రాయం**

ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఓడినా, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ చేసిన సెంచరీపై పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ ప్రశంసల వర్షం కురిపించాడు. రోహిత్ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు, విమర్శలకు ఈ సెంచరీయే సరైన సమాధానమని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో రోహిత్ (138) ఆడిన ఇన్నింగ్స్ ఒక "స్టేట్‌మెంట్ ఇన్నింగ్స్" అని, 50 ఓవర్ల ఫార్మాట్‌లో తానెందుకు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడో మరోసారి నిరూపించుకున్నాడని అక్మల్ అన్నాడు."2027 ప్రపంచకప్ జట్టులో రోహిత్‌కు చోటు దక్కదంటూ వదంతులు వ్యాపించాయి. కానీ, ఈ రోజు తన బ్యాట్‌తోనే వాటన్నింటికీ రోహిత్ సమాధానం చెప్పాడు" అని అక్మల్ ఒక పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. రోహిత్, విరాట్ కోహ్లీ లాంటి గొప్ప ఆటగాళ్లు ఎప్పుడు తప్పుకోవాలో వారే నిర్ణయించుకుంటారని, ఎవరూ వారిని బయటకు పంపలేరని స్పష్టం చేశాడు. భారత క్రికెట్ కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారిని ప్రదర్శన ఆధారంగా అంచనా వేయాలని సూచించాడు. అయితే, ఈ మ్యాచ్‌లో భారత ఓటమికి పేలవమైన బౌలింగే కారణమని అక్మల్ విశ్లేషించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ వంటి బౌలర్లు భారీగా పరుగులు ఇవ్వడం, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించకపోవడం జట్టును దెబ్బతీసిందని అన్నాడు. "ప్రధాన బౌలర్లే 70 నుంచి 100 పరుగులు ఇస్తే మ్యాచ్ గెలవడం కష్టం. కుల్‌దీప్ ఉండుంటే వికెట్లు తీసి ఫలితాన్ని మార్చేవాడేమో" అని అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 387/5 భారీ స్కోరు చేయగా, భారత్ 360/7 వద్ద పరిమితమై 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దీంతో సిరీస్‌ను 2-1 తేడాతో ఇంగ్లండ్ కైవసం చేసుకుంది.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## నాకు, అఖిల్, చైతన్యకి పండగలా ఉంది.. ఇల్లంతా కళకళలాడుతూ ఉంది: నాగార్జున



అక్కినేని అఖిల్ ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న భారీ విజయం 'లెనిన్' రూపంలో వరించింది. ఈ ఆనందాన్ని పంచుకునేందుకు సోమవారం నాడు 'బ్లాక్ బస్టర్ వైభవం' పేరుతో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ ఒకే వేదికపై కనిపించి అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ఈ విజయం తమ కుటుంబంలో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిందని నాగార్జున భావోద్వేగంతో చెప్పగా, తమ్ముడి విజయాన్ని చూసి ఓ అన్నయ్యగా, అభిమానిగా గర్వపడుతున్నానని నాగ చైతన్య అన్నారు. ఈ వేడుకలో డిస్ట్రిబ్యూటర్లకు, చిత్ర బృందానికి షీల్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. "చాలా కాలం తర్వాత డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లను పిలిచి ఇలా షీల్డులు ఇవ్వడం ఆనందంగా ఉంది. ప్రతిచోటా హౌస్ ఫుల్స్ పడుతున్నాయని ఫోన్లు వస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. మీకు (అభిమానులకు) ఎలా ఉందో తెలీదు కానీ, నాకు, అఖిల్, చైతన్యకు మాత్రం ఇంట్లో పండగలా ఉంది. ఇల్లంతా కళకళలాడుతోంది. ఈ ప్రేమ కోసం, ఈ అరుపుల కోసమే అఖిల్ ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాడు. ఆ ప్రేమను ప్రేక్షకులు, అభిమానులు తిరిగి చూపించారు. రైటర్ సత్యానంద్ గారు ఇచ్చిన ఇన్‌పుట్స్, అన్నపూర్ణ పోస్ట్ ప్రొడక్షన్ టీమ్ కష్టం ఈ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. రెండు వారాల ముందే సినిమాను పోస్ట్ ప్రొడక్షన్‌కు ఇస్తే అద్భుతమైన అవుట్‌పుట్ వస్తుంది. అందరూ ఈ విషయాన్ని గమనించాలి" అని అన్నారు.నాగ చైతన్య మాట్లాడుతూ.. "తమ్ముడు కాస్త లేట్‌గా వచ్చినా, అభిమానులు మాత్రం లేటెస్ట్‌గా సపోర్ట్ చేశారు. కథ విన్నప్పుడే అఖిల్ సక్సెస్ కొట్టాడని ఫిక్స్ అయ్యాను. 'లెనిన్' పాత్రకు, అఖిల్‌కు ఎలాంటి సంబంధం ఉండదు. కానీ ఆ పాత్ర కోసం తను పూర్తిగా మారిపోయాడు. ఓ అన్నయ్యగా, అభిమానిగా అఖిల్‌ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. నాన్నగారి ఫైర్ ఎలాంటిదో నాకు, అఖిల్‌కు బాగా తెలుసు. 'శివ', 'అన్నమయ్య', 'నిన్నే పెళ్లాడతా' వంటి చిత్రాలను ఆయన ఎంత డేరింగ్‌గా తీశారో, 'లెనిన్' విషయంలోనూ అదే డేరింగ్ చూపించారు. ఒక హీరోని ఎలా ప్రాజెక్ట్ చేయాలో నిర్మాత నాగవంశీకి బాగా తెలుసు. తమన్ తన సంగీతంతో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాడు. నా బేబీ సిసింద్రీకి ఇంత పెద్ద హిట్ ఇచ్చిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు" అని తన ఆనందాన్ని పంచుకున్నారు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ.. "ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మాట్లాడాం. విడుదలైన రెండో రోజు నుంచే థియేటర్లు పెంచి మాకు మద్దతుగా నిలిచిన డిస్ట్రిబ్యూటర్లకు థాంక్స్. కేవలం మూడు రోజుల్లోనే మా సినిమా బ్రేక్ ఈవెన్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ, మా కోసం వచ్చిన అక్కినేని అభిమానులకు, అన్నయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు. అఖిల్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన 'లెనిన్' చిత్రానికి మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు. జూలై 10న విడుదలై ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసుకుని, విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ వేడుకలో నిర్మాత నాగవంశీ, దర్శకుడు మురళీ కిశోర్ తదితరులు పాల్గొని ప్రేక్షకులకు, డిస్ట్రిబ్యూటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.


## బిగ్‌బాస్ అభిమానులకు శుభవార్త.. సెప్టెంబరులో కొత్త సీజన్

బిగ్‌బాస్ అభిమానులకు జియోస్టార్ శుభవార్త చెప్పింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో బిగ్‌బాస్ కొత్త సీజన్లు సెప్టెంబరులో ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని జియోస్టార్ అధికారికంగా ప్రకటించింది.హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, తెలుగులో నాగార్జున, తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్, బెంగాలీకి సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా బిగ్‌బాస్ ప్రయాణం, ప్రేక్షకాదరణ, సాంస్కృతిక ప్రభావం, బ్రాండ్‌లకు ఈ షో అందించిన అవకాశాలపై 'ఇండియాస్ బిగ్ రియాలిటీ' పేరుతో జియోస్టార్ ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేసింది.గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో మరింత ప్రజాదరణ పొందుతోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు. ఈసారి ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు ప్రారంభం కావడం షో చరిత్రలోనే అతిపెద్ద వేడుకగా నిలవనుందని పేర్కొన్నారు.




## మీ సినిమాలో నటించడానికి నేను రెడీ.. రాజమౌళికి పీవీ సింధు ఫన్నీ రిక్వెస్ట్

భారత బ్యాడ్మింటన్ స్టార్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి అంతర్జాతీయ వేదికపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయడం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి చారిత్రక ఘనతను అందుకుంది. నిన్న జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఆమె జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారిణి అకనే యమగూచిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో సింధు 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో జపాన్ ఓపెన్ గెలిచిన మొట్టమొదటి భారతీయ షట్లర్‌గా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, ఈ చారిత్రక విజయం తర్వాత ఆమె సోషల్ మీడియాలో చేసిన ఒక వ్యాఖ్య క్రీడా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సింధు అద్భుత విజయంపై స్పందించిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. "ఇది నిజమైన ఛాంపియన్ కంబ్యాక్. నీ అద్భుత విజయానికి శుభాకాంక్షలు సింధు. దేశం మొత్తం నిన్ను చూసి గర్విస్తోంది" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజమౌళి ప్రశంసలకు సింధు అంతే ఆసక్తికరంగా, చమత్కారంగా స్పందించింది.రాజమౌళికి ధన్యవాదాలు తెలిపిన సింధు, ఆయన దర్శకత్వంలో రాబోతున్న 'వారణాసి' చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె రాజమౌళికి ఒక సరదా ఆఫర్ ఇచ్చింది. "భవిష్యత్తులో మీ కథల్లో ఎప్పుడైనా ఒక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పాత్ర అవసరమైతే, ఓ 'కొత్త నటి'గా మారడానికి నేను సంతోషంగా సిద్ధంగా ఉన్నాను" అంటూ ట్వీట్ చేసింది. ఈ ఊహించని ఆఫర్‌తో సింధు అందరి దృష్టిని ఆకర్షించింది.ప్రస్తుతం రాజమౌళి, సింధు మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు ఖాయమని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్రీడా మైదానంలో ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా తన చమత్కారంతో అందరినీ ఆకట్టుకుంటున్న సింధుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.









## నువ్వే మాకు పెద్ద ఆశీర్వాదం.. కుమార్తె సితార పుట్టినరోజున నమ్రత ఎమోషనల్ పోస్ట్

సూపర్ స్టార్ మహేశ్ బాబు, నమ్రత శిరోద్కర్ కుమార్తె ఘట్టమనేని సితార నేడు పుట్టినరోజును జరుపుకుంటున్నారు. జులై 20న 14వ ఏట అడుగుపెట్టిన తన గారాలపట్టికి తల్లి నమ్రత సోషల్ మీడియా వేదికగా ప్రేమతో నిండిన శుభాకాంక్షలు తెలిపారు. కుమార్తె ఎదుగుదలను చూడటమే తన జీవితంలో అతిపెద్ద ఆశీర్వాదం అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు.సితార అందంగా ఉన్న ఒక ఫొటోను షేర్ చేస్తూ నమ్రత తన సందేశాన్ని పంచుకున్నారు. ఆ ఫొటోలో సితార పచ్చని లాన్‌లో ఒక చెట్టు కింద నలుపు రంగు టాప్, ప్రింటెడ్ స్కర్ట్‌తో స్టైలిష్‌గా కనిపించింది. "నా అందమైన పాపకు.. మా జీవితాలను ఇంత ప్రేమ, సంతోషంతో నింపినందుకు ధన్యవాదాలు. నువ్వు పెరగడం చూడటమే నా జీవితంలో అతి పెద్ద ఆశీర్వాదం. పుట్టినరోజు శుభాకాంక్షలు! లవ్ యూ సో మచ్" అని నమ్రత తన పోస్టులో పేర్కొన్నారు. సితార 2012 జులై 20న జన్మించారు. మహేశ్-నమ్రత దంపతులకు 2006లో జన్మించిన గౌతమ్ కృష్ణ అనే కుమారుడు కూడా ఉన్నాడు. కాగా, మహేశ్ బాబు, నమ్రత 2000 సంవత్సరంలో 'వంశీ' సినిమా షూటింగ్ సమయంలో ప్రేమలో పడ్డారు. ఐదేళ్ల పాటు ప్రేమించుకున్న ఈ జంట 2005 ఫిబ్రవరి 10న వివాహ బంధంతో ఒక్కటయ్యారు.గతంలో పలు ఇంటర్వ్యూలలో మహేశ్ బాబు వెల్లడించిన ప్రకారం.. పెళ్లికి ముందే తాను ఒక షరతు పెట్టానని, వివాహం తర్వాత నమ్రత నటనకు దూరంగా ఉండి కుటుంబాన్ని చూసుకోవాలని కోరినట్లు తెలిపారు. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పటికీ, మహేశ్ కోరికను గౌరవించి నటనకు దూరమైన నమ్రత, ఆ నిర్ణయం పట్ల తనకు ఎలాంటి విచారం లేదని, కుటుంబ జీవితాన్ని సంతోషంగా స్వీకరించానని స్పష్టం చేశారు. వివాహానికి ముందు నమ్రత బాలీవుడ్‌లో అగ్ర కథానాయికలలో ఒకరిగా పేరుగాంచారు. 1993లో 'మిస్ ఇండియా యూనివర్స్' కిరీటాన్ని గెలుచుకున్న ఆమె, 'వాస్తవ్', 'పుకార్', 'కచ్చే ధాగే', 'ఎల్ఓసీ కార్గిల్' వంటి ఎన్నో విజయవంతమైన హిందీ చిత్రాలలో నటించారు. తెలుగులో 'వంశీ' సినిమాతో పాటు కన్నడ, మలయాళ చిత్రాల్లోనూ ఆమె తన నటనతో మెప్పించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com